

# టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ బదిలిని నిలిపివేస్తూ హైకోర్టు ఆదేశాలు..

వివరాలు 02లో..

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్

Editor: Vanam Nagaiah

హైదరాబాద్
శనివారం
09-03-2024

వెల రూ.4/-
సంపుటి: 272 సంచిక: 15
పేజీలు: 04





# హైదరాబాద్ అభివృద్ధి బాధ్యత నాదే..

## గల్లీగల్లీని డెవలప్ చేస్తాం.. 2050 విజన్‌తో అభివృద్ధికి పాటుపడతాం..

- పాతబస్తీ మెట్రో రైల్ నిర్మాణ పనుల శంకుస్థాపనలో సీఎం రేవంత్
- ఇక్కడి నుంచి మెట్రోను ఎయిర్‌పోర్టుకు అనుసంధానం చేస్తాం
- చంచల్‌గూడ జైలును తరలించి.. స్థలంలో కేజీ టు పీజీ విద్యాసంస్థలు
- మూసీ నదిని సుందరీకరిస్తాం
- మజ్లిస్‌తో కలసి హైదరాబాద్ అభివృద్ధి: సీఎం

**కెరటం న్యూస్, చాంద్రాయణగుట్ట-మార్చి08:**

**రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగర అభివృద్ధి పూర్తి బాధ్యతను తాను తీసుకుంటానని, అందుకే పురపాలకశాఖను తన దగ్గరే పెట్టుకున్నానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం '2050 వైబ్రంట్ మాస్టర్ ప్లాన్'ను తయారు చేస్తున్నట్లు వెల్లడించారు. శుక్రవారం ఫలక్ నుమా సమీపంలోని ఫరూక్‌నగర్ బస్ డిపో వద్ద పాతబస్తీ మెట్రోరైలు ప్రాజెక్టు విస్తరణ పనులకు సీఎం శంకుస్థాపన చేశారు.**

హైదరాబాద్ మహా నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని, పాతబస్తీ ప్రాంతంపై ప్రత్యేక దృష్టిపెడతామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. 2050 విజన్‌తో పాతబస్తీ ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం ఎంఐఎం పార్టీతో కలసి పనిచేస్తామని చెప్పారు. శుక్రవారం పాతబస్తీ మెట్రోరైల్ నిర్మాణ పనులకు ఫలక్‌నుమా ఫారూక్‌నగర్‌లో సీఎం రేవంత్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. వివరాలు రేవంత్ మాటల్లోనే.. "హైదరాబాద్‌లో రవాణా సదుపాయాలు మెరుగుపరుస్తున్నాం. కంటోన్మెంట్‌లో రోడ్ల విస్తరణ చేపట్టాం. హైదరాబాద్‌లో పూర్తిస్థాయిలో మెట్రోరైల్ విస్తరిస్తే సామాన్య ప్రజలకు వెసులుబాటుగా ఉంటుంది. 2050 విజన్‌తో పాతబస్తీ ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం. అందరూ ఈ ప్రాంతాన్ని ఓల్డ్ సిటీ అని చిన్నచూపు చూస్తుంటారు. కానీ ఈ ప్రాంతమే ఒరిజినల్ సిటీ. ఓల్డ్ సిటీపై నాకు అవగాహన ఉంది. మా ఊరు(కల్వకుర్తి)కు చాంద్రాయణగుట్ట, సంతోష్నగర్ మీదుగానే వెళతాం. పాతబస్తీలో రోడ్ల నిర్మాణం కోసం ఎంపీ అసదుద్దీన్ కోరిన వెంటనే మిగతా 2లో..



## డబుల్ డెక్కర్ కారిడార్‌కు నేడే శంకుస్థాపన

- 5.32 కిలోమీటర్ల కారిడార్.. రూ.1,580 కోట్ల వ్యయం
- సికింద్రాబాద్ ప్యారడైజ్ జంక్షన్ నుంచి డెయిరీఫాం వరకు నిర్మాణం
- కండ్లకోయ వద్ద శంకుస్థాపన చేయనున్న సీఎం రేవంత్

2



సురేశ్ షెట్కార్ | రఘువీర్‌రెడ్డి | వంశీచంద్‌రెడ్డి | బలరాం నాయక్

# నలుగురికే లైన్‌క్లియర్

- 4 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్
- జహీరాబాద్, నల్లగొండ, మహబూబాబాద్, మహబూబ్‌నగర్‌కు ఎంపిక
- సురేశ్ షెట్కార్, రఘువీర్‌రెడ్డి, బలరాం నాయక్, వంశీచంద్‌రెడ్డికి టికెట్లు..

**కెరటం న్యూస్, న్యూఢిల్లీ-మార్చి 09:**

దేశవ్యాప్తంగా రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయనున్న 39 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను కాంగ్రెస్ హైకమాండ్ విడుదల చేసింది. ఇందులో భాగంగా తెలంగాణ నుంచి పోటీ చేసే నలుగురు అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. జహీరాబాద్, నల్లగొండ, మహబూబాబాద్, మహబూబ్‌నగర్ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులను ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శుక్రవారం మిగతా 2లో..



# రాజ్యసభకు సుధామూర్తి..

- 'నారీ శక్తికి నిదర్శనం': ప్రధాని మోదీ

**కెరటం న్యూస్, న్యూఢిల్లీ-మార్చి 09:**

మహిళా దినోత్సవం రోజున ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రచయిత, సామాజిక వేత్త, ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి సతీమణి సుధా మూర్తిని రాష్ట్రపతి ద్రౌపది మిగతా 2లో..

# శివాలయాల్లో బీజేపీ నేత తాండ్ర ప్రత్యేక పూజలు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

**శివరాత్రి పర్వదినాన్ని** పురస్కరించుకొని ఖమ్మం జిల్లా బిజెపి పార్లమెంట్ నాయకులు తాండ్ర వినోద రావు ప్రముఖ శైవ పుణ్యక్షేత్రం అయిన ఖమ్మం నియోజక వర్గంలోని కాల్వ వడ్డులో గల గుంటు మల్లేశ్వర స్వామి వారి దేవస్థానాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద రావు మాట్లాడుతూ- ఆ పరమేశ్వరుని దివ్య ఆశీస్సులతో మిగతా 2లో..








## ఉద్యోగులను కించపరిస్తే మీ ఇండ్లు ముట్టడిస్తాం

- మాజీ మంత్రి హరీష్ రావుకు టీజీఓ నేత ఏలూరి హెచ్చరిక
- మేము రైతులకు వ్యతిరేకం కాదు..
- పదేండ్లుగా మా గొంతులు నొక్కారు..
- తప్పుడు కేసులు పెట్టి వేధించారు..
- 317జీఓ తెచ్చి ఉద్యోగుల ఉసురు తీశారు..
- మీకు పాలాభిషేకాలు, పాదాభివందనాలు చేసినోళ్లకు ప్రమోషన్లు ఇచ్చారు..
- నోరు అదుపులో పెట్టుకోవాలంటూ టీజీఓ చురక

**వనం నాగయ్య, కెరటం న్యూస్**

'మాజీ మంత్రి హరీష్‌రావు నోరు అదుపులో పెట్టుకోవాలి..ఉద్యోగులను కించపరిస్తే ..మీ ఇండ్లు ముట్టడిస్తాం..తస్మాత్ జాగ్రత్త.. ఉద్యోగులంటే అంత చులకనా..?' అంటూ మాజీ మంత్రి హరీష్ రావుకు టీజీఓ రాష్ట్ర మిగతా 2లో..

# హరీష్‌రావు దురహంకారానికి నిదర్శనం..

- హరీష్ రావు దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయులు..
- ఓటమిపాలైనా మారని మానసిక స్థితి..
- టిఆర్ఎస్ మూరత్వానికి నిదర్శనం
- రాజకీయ మనుగడ కోసం ఏ స్థాయికి అయినా దిగజారుతారు
- తెలంగాణ ప్రజల బుద్ధి చెప్పినా...!

2



కెరటం న్యూస్ (సామాన్యుని ఆయుధం)

శనివారం 09, మార్చి 2024



## శివాలయాల్లో బీజేపీ నేత తాండ్ర ప్రత్యేక పూజలు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రజలందరూ సుభిక్షంగా, సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించానని చెప్పారు. ప్రముఖ క్షేత్రమైనటువంటి ఈ పుణ్యక్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేయడం కోసం కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేకమైన నిధులు తేవడం కోసం ప్రయత్నం చేస్తానని తెలిపారు. అదే విధంగా భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించిన దేవాలయ పోలీస్ శాఖ వారిని అభినందించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వారిని కోరారు. దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ పాలనలో ప్రజలందరూ సుభిక్షంగా ఉన్నారని, దేశంలో మునుపెన్నడూ లేని విధంగా మతసామరస్యాలు పరిడవిల్లడానికి దోహదపడ్డారని తెలిపారు. అదే విధంగా రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కూడా మూడవసారి మన ప్రియతమ నేత నరేంద్ర మోడీని ప్రధాన మంత్రిని చేయడం కోసం ప్రజల యొక్క ఆశీస్సులు కావాలని వారు సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో 3 టౌన్ అధ్యక్షులు కొణతం లక్ష్మి నారాయణ, జిల్లా నాయకులు జంగిలి రమణ, రేపాకుల సైదులు, మృత్యుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ డెక్కర్ కారిడార్‌కు నేడే శంకుస్థాపన..

**కెరటం న్యూస్, హైదరాబాద్-మార్చి 09:**

హైదరాబాద్ జంట నగరాలతోపాటు ఉత్తర తెలంగాణలోని ఐదు జిల్లాల ప్రజలకు ప్రయోజనకరమైన 'డబుల్ డెక్కర్ కారిడార్' కు సీఎం రేవంత్‌రెడ్డి శనివారం శంకుస్థాపన చేయనున్నారు. 44వ నంబర్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-44)పై దశాబ్దాలుగా వాహనదారులు ఎదుర్కొంటున్న కష్టాలకు దీనితో ఉపశమనం లభించనుంది. రూ.1,580 కోట్లతో 5.32 కిలోమీటర్ల మేర ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించనున్నారు. తర్వాత దీనిపైనే మెట్రోరైల్ మార్గాన్ని ఏర్పాటు చేస్తారు. ప్రతిపాది కారిడార్ సికింద్రాబాద్‌లోని ప్యారడైజ్ జంక్షన్ నుంచి మొదలై తాడ్‌బండ్ జంక్షన్, బోయినపల్లి జంక్షన్ల మీదుగా డెయిరీ ఫామ్ రోడ్డు వద్ద ముగుస్తుంది. మొత్తం కారిడార్ పొడవు 5.32 కిలోమీటర్లుకాగా.. ఇందులో ఎలివేటెడ్ కారిడార్ 4.65 కిలోమీటర్లు, అండర్‌గ్రౌండ్ టన్నెల్ సుమారు 600 మీటర్ల వరకు ఉంటాయి. మొత్తం 131 పియర్స్ (స్తంభాలు)తో.. ఆరు వరుసల రహదారిని నిర్మిస్తారు. ఈ కారిడార్‌లోకి ప్రవేశించేందుకు, దిగేందుకు బోయినపల్లి జంక్షన్ సమీపంలో ఇరువైపులా రెండు చోట్ల (0.248 కిలోమీటర్ వద్ద), (0.475 కిలోమీటర్ వద్ద) ర్యాంపులు నిర్మిస్తారు. ఎలివేటెడ్ కారిడార్ పూర్తయ్యాక దానిపై మెట్రోరైల్ మార్గం నిర్మిస్తారు. దానితో ఇది డబుల్ డెక్కర్ కారిడార్‌గా మారుతుంది.

**రోజూ వేలాది వాహనాలు..**

ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్న ప్రాంతంలో ప్యారడైజ్ జంక్షన్ వద్ద రోజూ సగటున 1,57,105 వాహనాలు (ప్యాసింజర్ కార్ యూనిట్ పర్ డే-పీసీయూ) ప్రయాణిస్తుంటే.. ఓఆర్ఆర్ జంక్షన్ సమీపంలో 72,687 వాహనాలు వెళ్తున్నాయి. ప్రస్తుతం ఈ దారి ఇరుగ్గా ఉండటంతో ట్రాఫిక్ స్తంభించిపోతూ.. వాహనదారులు, ఆయా ప్రాంతాల ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారు. తరచూ ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. ఎలివేటెడ్ కారిడార్ పూర్తయితే ఈ కష్టాలు తీరుతాయి.

**ఎలివేటెడ్ కారిడార్ విశేషాలివీ..**

- మొత్తం పొడవు: 5.320 కిలోమీటర్లు
- ఎలివేటెడ్ కారిడార్: 4.650 కిలోమీటర్లు
- అండర్‌గ్రౌండ్ టన్నెల్: సుమారు 600 మీటర్లు
- సేకరించాల్సిన భూమి: 73.16 ఎకరాలు
- ఇందులో రక్షణశాఖ భూమి: 55.85 ఎకరాలు
- ప్రైవేట్ స్థలాలు: 8.41 ఎకరాలు
- అండర్‌గ్రౌండ్ టన్నెల్ కోసం: 8.90 ఎకరాలు
- మొత్తం ప్రాజెక్టు వ్యయం: రూ.1,580 కోట్లు

**ప్రాజెక్టుతో ప్రయోజనాలివీ..**

- జాతీయ రహదారి-44లో సికింద్రాబాద్‌తోపాటు ఆదిలాబాద్ వైపు జిల్లాల ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తీరుతాయి.
- హైదరాబాద్ నగరం మధ్య నుంచి ట్రాఫిక్ ఆటంకాలు లేకుండా ఓఆర్ఆర్ వరకు చేరుకునే అవకాశం.
- మేడ్చల్-మల్కాజిగిరి-మెదక్-కామారెడ్డి-నిజామాబాద్-నిర్మల్-ఆదిలాబాద్‌కు ప్రయాణికులు, సరకుల రవాణా వేగంగా సాగనుంది.

## టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ బదిలిని నిలిపివేస్తూ హైకోర్టు ఆదేశాలు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఊరు పేరు (అడ్రస్ )లేని వ్యక్తి చేసిన ఆరోపణలపై ప్రాథమిక విచారణ కూడా జరపకుండా బదిలి చేయటం పై గౌరవ హై కోర్ట్ ను సంప్రదించిన అఫ్జల్ హాసన్ కు ఊరట లభించింది. రిట్ పిటిషన్ నం: 6192 ఆఫ్ 2024 %జ్.7-3-24..%పైన పేర్కొన్న పిటిషనర్ తన న్యాయవాది శ్రీ ఎమ్ ప్రతీక్ రెడ్డి ద్వారా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 కింద ఈ పిటిషన్‌ను సమర్పించారు , దానితో దాఖలు చేసిన అఫిడవిట్‌లో పేర్కొన్న పరిస్థితులలో, సుప్రీం కోర్ట్ రూలింగ్ కు వ్యతిరేకంగా చట్టవిరుద్ధంగా ,ఏకపక్షంగా అసమంజసమైన, రాజ్యాంగ విరుద్ధమైన, సహజ న్యాయం యొక్క సూత్రాలను ఉల్లంఘిస్తూ గుర్తు తెలియని వ్యక్తుల పేరుతో ఇచ్చిన దరఖాస్తు పై ప్రాథమిక విచారణ జరపకుండా చేసిన బదిలీని నిలిపి వేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన గౌరవ హై కోర్ట్ ఆదేశాలతో తాత్కాలికంగా స్టే విధించినట్టు అఫ్జల్ హసన్ శుక్రవారం బొక ప్రకటనలో తెలిపారు.ద

## శ్రీరాంసాగర్‌లో ముగ్గురు గల్లంతు

**కెరటం న్యూస్, నిజామాబాద్-మార్చి 09:**

మహాశివరాత్రి పండుగపూట నిజామాబాద్ జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. శ్రీరాంసాగర్ జలాశయంలో పడి ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. ఈ ఘటన ముప్కాల్ మండలంలోని ఎస్సారెస్పీ లక్ష్మీ కాలువ హెడ్‌రెగ్యులేటర్ వద్ద శుక్రవారం జరిగింది. గల్లంతైన యువకులను సాయినాథ్, లోకేష్, మున్నాగా గుర్తించారు. వీరంతా జక్రాన్‌పల్లి మండలం గున్యా తండా వాసులుగా గుర్తించారు. యువకులు మునిగిపోవడాన్ని గమనించిన స్థానికులు పోలీసులు, అధికారులకు సమాచారమిచ్చారు. స్థానికులు, పోలీసులు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టారు.

# హైదరాబాద్ అభివృద్ధి బాధ్యత నాదే..




(మొదటి పేజీ తరువాయి..)

రూ.200 కోట్లు మంజూరు చేశాం. హైదరాబాద్‌లో ఎక్కడెక్కడో మెట్రోరైల్‌ను ప్లాన్ చేసిన గత పాలకులు పాతబస్తీ మెట్రోను విస్మరించారు. మేం నాగోల్ నుంచి ఎల్‌బీనగర్‌కు, అక్కడి నుంచి చాంద్రాయణగుట్ట, మైలార్‌దేవ్‌పల్లి, పి-7 రోడ్డు మీదుగా ఎయిర్‌పోర్టుకు మెట్రోను అనుసంధానం చేస్తాం. దీంతోపాటు రాజేంద్రనగర్‌లో నిర్మించనున్న హైకోర్టు వరకు, రాయదుర్గం-ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, మియాపూర్-ఆర్సీపురం వరకు మెట్రోను విస్తరిస్తాం. మీరాలం ట్యాంక్ వద్ద రూ.363 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేపడతాం.

**అభివృద్ధి కాంగ్రెస్ హయాంలోనే..**

మెట్రోరైల్, ఓఆర్ఆర్, ఎయిర్‌పోర్ట్ అన్నీ కాంగ్రెస్ హయాంలోనే నిర్మించాం. 2004 నుంచి 2014 మధ్య హైదరాబాద్‌కు కృష్ణా, గోదావరి తాగునీటిని తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్‌దే. మూసీ నదిని సుందరీకరించి, దేశంలోనే చక్కటి టూరిస్ట్ స్పాట్‌గా మారుస్తాం. ఇందులో భాగంగానే అక్బరుద్దీన్ ఒవైసీతో కలసి లండన్‌లో థేమ్స్ నదిపై అధ్యయనం చేశాం. గుజరాత్‌లో సబర్మతీ నదిని అభివృద్ధి చేసిన ప్రధాని మోదీ.. ఇక్కడ గండిపేట నుంచి 55 కిలోమీటర్ల పొడవునా మూసీ సుందరీకరణకు కూడా కేంద్ర నిధులు వెచ్చించాల్సిన అవసరం ఉంది. మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు ఇచ్చినది వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే. నేను కూడా మైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తా. అందుకే మైనార్టీ శాఖ, మున్సిపల్ శాఖలను నా వద్దే ఉంచుకున్నా.

**చంచల్‌గూడ జైలును తరలిస్తాం..**

చంచల్‌గూడ జైలును హైదరాబాద్ నగరం వెలుపలకు తరలిస్తాం. ఆ స్థలంలో కేజీ, పీజీ క్యాంపస్ ద్వారా విద్యను అందిస్తాం. ఉస్మానియా ఆస్పత్రికి కొత్త భవనాన్ని నిర్మిస్తాం. 1994-2004 మధ్య టీడీపీ, 2004-2014 కాంగ్రెస్, 2014-2023 వరకు బీఆర్ఎస్ పాలించాయి. నేను 2024 నుంచి 2034 వరకు ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా.."అని సీఎం రేవంత్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, మజ్లిస్ ఎమ్మెల్యేలు ముబీన్, మీర్ జుల్ఫికర్ అలీ, జాఫర్ హుస్సేన్ మేరాజ్, అహ్మద్ బలాలా, ఎమ్మెల్సీ రియాజుల్ హఫెండీ, ప్రభుత్వ సలహారు షబ్బీర్ అలీ, సీఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, మెట్రోరైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నలుగురికే లైన్‌క్లియర్

(మొదటి పేజీ తరువాయి..)

వెల్లడించారు. తెలంగాణలో మొత్తం 17 లోక్‌సభ స్థానాలు ఉన్న సంగతి తెలిసిందే. కాగా మహబూబ్‌నగర్ నుంచి వంశీచంద్‌రెడ్డి, జహీరాబాద్ నుంచి సురేశ్ షెట్కార్, నల్లగొండ నుంచి మాజీ మంత్రి జానారెడ్డి కుమారుడు కుందూరు రఘువీర్ రెడ్డి, మహబూబాబాద్ నుంచి బలరాం నాయక్ పోటీ చేయనున్నారు. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో లోక్‌సభ స్థానాలు కేటాయిస్తామంటూ ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ అధిష్టానం.. ప్రస్తుతం ప్రకటించిన నలుగురు అభ్యర్థులకు తొలి జాబితాలోనే చోటు కల్పించింది.



## రాజ్యసభకు సుధామూర్తి..

(మొదటి పేజీ తరువాయి..)

ముర్ము రాజ్యసభకు నామినేట్ చేశారు. సుధామూర్తి ఎంపికపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేస్తూ.. ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ఈ ప్రకటన చేయడం సంతోషంగా ఉందన్నారు. రాజ్యసభలో ఆమె ప్రాతినిధ్యం భారత 'నారీ శక్తి'కి శక్తివంతమైన నిదర్శమని మోదీ పేర్కొన్నారు. సామాజిక సేవలో సుధామూర్తి స్ఫూర్తిదాయక ముద్ర వేశారని కొనియాడారు. విద్య, దాతృత్వంతో సహా విభిన్న రంగాల్లో ఆమె చేసిన కృషి అపారమైనదని ప్రశంసించారు. మహిళల శక్తి, సామర్థ్యాలను చాటిచెప్పేలా ఆమె పార్లమెంట్ పదవీకాలం ఉన్నతంగా సాగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ట్విటర్‌లో పోస్టు చేశారు. కాగా సుధామూర్తి.. భారతీయులకు పరిచయం అక్కర్లేని వ్యక్తి. టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్ ఫౌండర్ నారాయణమూర్తి సతీమణిగానే కాకుండా రచయిత్రి, విద్యావేత్త సామాజిక వేత్తగా అందరికీ సుపరిచితురాలే. తన కోసం మాత్రమే కాకుండా సమాజం కోసం ఆలోచించే వారు అతి తక్కువమంది కనిపిస్తుంటారు. అలాంటి వారిలో సుధామూర్తి ముందువరుసలో ఉంటారు. వేల కోట్లకు అధినేత అయినా.. సింప్లీ సిటీకి మారుపేరులా ఉంటారు. సుధామూర్తి సమాజానికి చేస్తున్న సేవలను గుర్తించి ఇటీవల భారత ప్రభుత్వం ఆమెను పద్మభూషన్ అవార్డుతో సత్కరించిన విషయం తెలిసిందే.

## ఉద్యోగులను కించపరిస్తే మీ ఇండ్లు ముట్టడిస్తాం..

(మొదటి పేజీ తరువాయి..)




అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు హెచ్చరిక చేశారు. మేము రైతులకు వ్యతిరేకం కాదు..పదేండ్లుగా ఉద్యోగులుగా ఉన్న మా గొంతులు నొక్కారు.. తప్పుడు కేసులు పెట్టి వేధించారు.. 317జీఓ తెచ్చి ఉద్యోగుల ఉసురు తీశారు.. మీకు పాలాభిషేకాలు, పాదాభివందనాలు చేసినోళ్లకు ప్రమోషన్లు ఇచ్చారు.. ఇకన్నైనా హరీష్‌రావు నోరు అదుపులో పెట్టుకోవాలంటూ టీజీ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి చురకలంటించారు. శుక్రవారం ఖమ్మంలోని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా యూనియన్ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, టీజీఓ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, టీజీఓ జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీఎన్‌జీఓ, ఫోర్త్ క్లాస్ ఎంప్లాయీస్ యూనియన్, డ్రైవర్ల సంఘం తదితరులతో కలిసి వారు మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా టీజీఓ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మాజీ మంత్రి హరీష్‌రావు ఏసీ గదుల్లో కూర్చునే ఉద్యోగులకు జీతాలెందుకని ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యాఖ్యలు చెయ్యడం సరికాదన్నారు. ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని చెప్పుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగులను, ఉద్యోగుల సంఘాలను, సొసైటీలను పదేండ్లుగా నిర్వీర్యం చేస్తూ మా గొంతులు నొక్కడమే కాకుండా.. మాపై రాజ్య హింసకు పాల్పడ్డారని తీవ్రంగా ఆరోపించారు. బీఆర్ఎస్ మంత్రులకు, నాయకులకు తాపేదార్లుగా ఉన్నవారికి, వారికి పాలాభిషేకాలు, పుష్పాభిషేకాలు, పాదాభివందనాలు చేసిన వారికి ప్రమోషన్లు, బదిలీలు చేశారనీ, సాధారణ ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని ఎద్దేవాచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా ఉద్యోగుల వ్యతిరేకంగా పనిచేసిందని టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి ఆరోపించారు. 317జీఓతో ఉద్యోగుల ఉసురు తీశారని విమర్శించారు. సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా...బీఆర్ఎస్ సర్కారులో ఏమాత్రం చలనం లేక పోవడమే కాకుండా..90శాతం మంది ఉద్యోగులు కోరుకునే ఓల్ట్ పెన్షన్ విధానాన్ని కనీసం పరిగణనలోకి కూడా తీసుకోలేదని విమర్శించారు. గడిచిన పదేండ్లలో కేవలం ఒక్కసారే సాధారణ బదిలీలు చేశారనీ, అదికూడా వారి తాపేదార్లకు చేసి మమ అనిపింపచారని ఏలూరి ఫైర్ అయ్యారు.

**ఇప్పుడే స్వేచ్ఛా వాయివులు పీల్చుకుంటున్నాం...**

గడిచిన పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వ దాష్టీకాలకు గురై ఉద్యోగులు అనేక రకాలుగా శారీరకంగా, మానసికంగా, రాజ్యహింసకు గురై మానసిక క్షోభను అనుభవించి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో స్వేచ్ఛావాయివులు పీల్చుకుంటున్నామని టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గడిచిన పదేండ్లలో ఒకటో తేదీన జీతాలు ఇచ్చి ఉద్యోగుల కుటుంబాల్లో ఆనందం నింపిన రోజు లేదని ఏలూరి శ్రీనివాసరావు గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యోగులకు అన్ని విధాలుగా సహకరిస్తామని చెప్పిన మాట నిలబెట్టుకుందని ఏలూరి హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగుల పెండిరగ్ బిల్లులు, డీఏలు, పీఆర్సీ, పెండిరగ్‌లో ఉన్న జీపీఎఫ్, టీఎస్‌జీఎల్‌ఐ, మెడికల్ బిల్లుల రీఎంబర్స్ మెంట్, పెన్షన్ బిల్లులు తదితర సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు భరోసా కల్పిస్తూ ఒక కార్యాచరణ ప్రకారం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మార్గం చూపుతోందని ఏలూరి అన్నారు. అందుకే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కోసం అవసరమైతే ఒక గంట అదనంగా పనిచేస్తామని, మాకు తోడుగా ఉండేందుకు కృషిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సేవ చేసి రుణం తీర్చుకుంటామని అన్నారు. ఇకన్నైనా హరీష్‌రావు ఉద్యోగుల గురించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకపోతే అవసరమైతే మీ ఇండ్ల ముందు నిరసనలు తెలపాల్సి ఉంటుందని హెచ్చరించారు.

**అగ్గిపెట్టె హరీష్ నోరు జాగ్రత్త..: కస్తాల, మోదుగు (టీజీఓ అధ్యక్ష, కార్యదర్శులు)**

టీజీఓ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, టీజీఓ జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి, తదితరులు మాట్లాడుతూ.. అగ్గిపెట్టె హరీష్‌రావు నోరు జాగ్రత్తగా అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. మీరు ఒకటో తేదీన జీతాలు ఇవ్వకపోగా ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలు వేసి, ఉద్యోగులను కించపరుస్తారా..? అని ప్రశ్నించారు. మేమంతా రైతు కుటుంబాలనుండి వచ్చిన వారిమేననీ, రైతులకు మాకు మధ్య చిచ్చులు పెట్టి చులకన కావద్దని వారు హెచ్చరించారు. ఇకన్నైనా నోరు అదుపులో పెట్టుకోకపోతే మీకు నిరసనలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీజీఓ యూనియన్ నేతలు విజయలక్ష్మి, సతీష్, హరికిషన్, నయీంపాషా, రామకృష్ణ, మోహన్, సంజీవరెడ్డి, హరీష్, శేషు ప్రసాద్, రమేష్, బాలాజీ, భాస్కర్, దస్రు, టీ.శ్రీనివాసరావు, టీఎన్జీఓ నేతలు కొణిదెల శ్రీనివాసరావు, గుంటుపల్లి శ్రీనివాసరావు, బాలకృష్ణ, పొట్టపింజర రాజారావు, రాధాకృష్ణ, రవిచంద్ర, డ్రైవర్ల సంఘం నేతలు హకీం, పంతులు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నేతలు బిక్కు నాయక్, బేగ్, అంజమ్మ, కృష్ణయ్య, ఐకేపీ నేతలు నరేందర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హరీష్‌రావు దురహంకారానికి నిదర్శనం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఉద్యోగుల జీతభత్యాలు చెల్లింపు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఆర్థిక మంత్రి హరీష్ రావు దిష్టిబొమ్మను ఖమ్మంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు దగ్ధం చేశారు. ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపు విషయంలో హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను టీఎస్ సీపీఎస్‌ఈయూ ఖమ్మం జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తుంది... ఉద్యోగులు సకలజనులు ఉద్యమం చేస్తేనే నేటి తెలంగాణ ఆవిష్కారమైందనే కనీస జ్ఞానాన్ని హరీష్ రావు మర్చిపోయి మాట్లాడుతున్నారని, గడిచిన పదేళ్లలో ఉద్యోగులను అనేక ఇబ్బందులకు గురిచేసిన కారణంగానే గుణపాఠం నేర్చుకోవాల్సి వచ్చిందనే సంగతిని మర్చిపోయి వ్యాఖ్యలు చేస్తున్నారని టీఎస్ సీపీఎస్‌ఈయూ ఖమ్మం జిల్లా శాఖ మండిపడింది.

**ఒక జీతాలే కాదు..**

గడిచిన 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయులు జీతాల కోసం మాత్రమే కాక అనేక ప్రయోజనాలను నష్టపోవాల్సి వచ్చిందని ఆవేదన చెందారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షలను వారి హక్కులను ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా టిఆర్ఎస్ ప్రభుత్వం మొండివైఖరి వల్ల ఉద్యోగులు తీవ్ర నష్టానికి లోనయ్యారని సంఘం స్పష్టం చేసింది..

**ఉద్యోగులు మీ రాజకీయ క్రీడలో భాగం కాదు..**

టిఆర్ఎస్ పార్టీ అధికారం కోసం రానున్న ఎంపీ ఎలక్షన్లో ఓటు బ్యాంకు సాధించడం కోసం చేస్తున్న ప్రకటనలు పూర్తిగా రాజకీయ దురుద్దేశపూరితమైనవని, రాష్ట్ర రాజకీయాలకు రాష్ట్ర ఉద్యోగుల ప్రయోజనాలకు ఎలాంటి సంబంధం ఉండదని.. న్యాయబద్ధంగా రావాల్సిన హక్కులను సాధించుకోవడం కోసం ఉద్యోగులు సమైక్యంగా ఉంటారని ఆ సంఘం ఒక ప్రకటనలో తెలియజేసింది..

**ఏడి ఏ లు మాత్రమే కాదు..**

ఉద్యోగ ఫ్రెండ్లీ గవర్నమెంట్ గా ముందుకు వెళుతున్న రేవంత్ సర్కార్ తో కొట్లాడి పెండింగ్లో ఉన్న డీఏలు సాధించడం మాత్రమే కాక పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించుకోవడంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ సుదీర్ఘకాల ఆకాంక్షను నెరవేర్చుకునేందుకు ముందుకు సాగుతున్న ఈ తరుణంలో హరీష్ రావు ప్రకటన నిసిగ్గుగా ఉందని ఉద్యోగ, ఉపాధ్యాయులు స్పష్టం చేశారు..

**హరీష్ రావు దిగజారుడుతనానికి నిదర్శనం..**

ఏనాడు ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆలోచనలను వినడానికే సిద్ధంగా లేని హరీష్ రావు ఈ రకమైన ప్రకటనలు చేయడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని నేతలు స్పష్టం చేశారు. అందుకే తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పి సరైన స్థానంలో కూర్చోబెట్టారని ఇప్పటికైనా మీ చౌకబారు ప్రకటనలు మానుకోకపోతే సమైక్యంగా బుద్ధి చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ సీపీఎస్ ఈయూ జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్, ప్రధాన కార్యదర్శి గార నరసింహారావు , అసోసియేట్ ప్రెసిడెంట్ చర్ల శ్రీనివాసరావు, అసోసియేట్ ప్రెసిడెంట్ ముక్తవరం శ్వేత, ఆర్గనైజింగ్ సెక్రటరీ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా మణులకు సత్కారం



(ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి)

ప్రముఖ సామాజిక నాయకులు గుంతటి వీర భద్రం జంగం లక్ష్మణరావు లింగాల రవికుమార్ కనకయ్య జమ్మి జైపాల్ పలువురు వక్తలు మహిళల యొక్క సేవలను కొనియాడారు. మహిళల యొక్క హక్కులను కాపాడ్డానికి నిరంతరం కృషి చేస్తామని ఆయా సంఘాల నాయకులు తెలిపినారు.నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని "పే బ్యాక్ టు సొసైటీ", "డా బి ఆర్ అంబేద్కర్ సంగం", "ఖమ్మం జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ " తరపున సామాజిక సేవ చేసే కార్యకర్తలు, డాక్టర్లు ఐన డా స్వర్ణ కుమారి, డా అంబటి విమల, డా శశా%శీ%క, డా ఉషశ్రీ, జాతీయ వెయిట్ లిఫ్టింగ్ లో గోల్డ్ మెడలిస్ట్ %ం% నాలుగు సార్లు పథకాలు సాధించిన "వేముల సాహితీ" లెక్చరర్ కామా విజయలక్ష్మి మరియు ఎస్సీ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ శ్రీమతి కృషవేణి లను శాలువాలతో సత్కరించి, బొకేలతో అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పే బ్యాక్ టు సొసైటీ తరపున జంగం లక్ష్మణ్ రావు చిహెచ్ కనకయ్య, జమ్మి జైపాల్ లు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ సంఘ జిల్లా సభ్యులు గుంతేటి విరభద్రం, అంబేద్కర్ సంగం తరపున లింగాల రవికుమార్, డా బాబురత్నాకర్, డా శివకృష్ణ, పాగా బాబురావు(రిపోర్టర్), తెలంగాణా శ్రీనివాస్, తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల్ల సత్యం, వి మోహన్, గాదరి బాబు, జి శ్రీనివాస్ శాన్వి హాస్పిటల్ మేనేజర్ అంజన్న తదితరులు పాల్గొన్నారు. భాధ్యులు వీరభద్రం, రవి, జైపాల్, కనకయ్య, లక్ష్మణ్ రావు లు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రానిస్తూ ముందుకు పోవాలని ఆకాంక్షించారు.



# అమ్మకు కష్టం వచ్చింది?



## అమ్మను ప్రభుత్వం ఆదుకోదా?

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

ఏడుపదులు వయసులో ఎర్రని ఎండలో కాళ్ల సందున చెప్పును ఒడుపుగా పట్టుకుని ఆరే తో కుట్టు కుట్టు పొందికగా వేస్తూ జానెడు పొట్ట కోసం మహిళా దినోత్సవం రోజున ఆమె పడుతున్న కష్టం చూసి పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఎస్బిఐ బ్యాంకు ప్రక్క సందులో రోడ్డుమీద చెప్పులు కొట్టుకుంటుంది. మధిర కళామందిరం రోడ్ లోని ఎస్సీ కాలనీకి చెందిన ఏసుపోగు మారతమ్మ (70) సంవత్సరాలు వయసులో చెప్పులు కుడుతూ శ్రమైక జీవన సౌందర్యానికి ఆమె కలికితు రాయి అనవచ్చు. చెప్పులు కుట్టే వృత్తిలో నిత్యం కష్టపడుతూ కుటుంబ భారాన్ని మోస్తున్నారు ఎండలో ఆమెను పలకరించినప్పుడు తనకు ఉండటానికి కూడా ఇల్లు లేదని ఎన్నో ఏళ్లుగా ఈ వృత్తినే నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నానని అందరూ వచ్చి ఫోటోలు తీసుకుని పోయే వారు మాత్రమే కానీ సాయం చేసే వారు ఎవరూ లేరని ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ తమ బ్రతుకులు మారడం లేదని ఆమె నిర్వేదంగా అన్నారు మహిళా చైతన్యం గురించి గొప్పలు చెప్పుకునే మహిళా దినోత్సవం రోజున ఆ అమ్మకు వచ్చిన కష్టాన్ని గుర్తించి నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అంద చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా శ్రీకాంతానాయకేశ్వరి సమేత శ్రీ వైద్యనాథ స్వామి కళ్యాణ మహోత్సవం





## భక్తులకు పులిహోర, మజ్జిగ, చక్రపొంగలి పంపిణీ

నవతెలంగాణ నేలకొండపల్లి 8

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నేలకొండపల్లి పట్టణంలో గల శ్రీవైద్యనాథస్వామి దేవాలయం నందు శుక్రవారం మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేవాలయం నందుగల శ్రీకాంతనాయకేశ్వరి సమేత శ్రీ వైద్యనాథ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు వేల సంఖ్యలో దేవాలయాన్ని సందర్శించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. చుట్టుప్రక్కల గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి పరమేశ్వరుడిని దర్శించుకున్నారు. శ్రీ వైద్యనాథ స్వామి దేవాలయం ప్రక్కన గల కత్తువ వాగులో భక్తులు మైల స్నానాలు పూర్తి చేసుకున్నారు. శ్రీ వైద్యనాథ స్వామి దేవాలయాన్ని భక్తులు సందర్శించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని దేవాలయ ధర్మకర్త ఉన్నం వెంకయ్య ఆధ్వర్యంలో అర్చకులు పురాణం దివాకర్, పురోహితులు జక్కేపల్లి పాపయ్య శాస్త్రి జరిపించారు. ఈ సందర్భంగా వివిధ వాసవి క్లబ్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పరమాన్నం, పులిహోర, పానకాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆఫీసర్ రేగూరి వాసవి పంపిణీ చేశారు. మండల యువజన కాంగ్రెస్, రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పులిహోర, మంచినీరు, చక్రపొంగలి, మజ్జిగను జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు గుండా బ్రహ్మం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అంతర్జాతీయ జాయింట్ సెక్రటరీ, స్థానిక వర్తక సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, రీజియన్ చైర్మన్ దోస్పాటి చంద్రశేఖర్, నేలకొండపల్లి ఎంపీటీసీ దోస్పాటి కల్పన, జోన్ చైర్మన్ షరాబు పవన్, జయశ్రీ, కొత్త భవాని, అత్తులూరి నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయంతో పాటు వివిధ గ్రామాలలోని శైవ, వైష్ణవ దేవాలయాలలో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు.



# మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలపై పిఆర్టియు అధ్వర్యంలో నల్ల బడ్జీలతో నిరసన

(ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి)

పిఆర్టియు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ గాల్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి ఆదేశానుసారం పి.ఆర్.టి.యు ఉమ్మడి ఖమ్మం జిల్లా శాఖల అధ్వర్యంలో శుక్రవారం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నల్ల బడ్జీలతో మాజీ మంత్రి హరీష్ రావు అనుచిత వ్యాఖ్యలను వెం టనే ఉపసంహరించుకోవాలని కోరుతూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు . ఈ సంద ర్భంగా పి.ఆర్.టి.యు ఖమ్మం జిల్లా శాఖ అధ్యక్షులు మట్టా శ్రీనివాసరావు మాట్లా డుతూ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలను చిన్న చూపు చూసి అభాసుపాలు ఐన సంఘ టన మరువొద్దని , ఇలాంటి సంఘటనలు పునరావృతం ఐతే భవిష్యత్తులో మీ పార్టీకి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు ప్రధాన కార్య దర్శి కొమ్మినేని అనిల్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ అధ్యక్షులు బొళ్ళ సుధాకర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి ఎండీ జావేద్ మియా మరియు ఉపాధ్యాయులు పాల్గోన్నారు .

# మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్పాహార వితరణ కార్యక్రమం

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో స్విమ్మింగ్ సభ్యులందరూ కలిసి శివాలయ దర్శనానికి వచ్చి వెళ్లే భక్తులకు అల్పా హారం (టమాటా బాత్ మరియు దద్దోజనం) అందించడం జరిగింది.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు జంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శివాలయ దర్శనానికి గ్రామీణ ప్రాంతాల నుండి విచ్చేయుచున్న భక్తులకు గత ఐదు సంవత్సరాలుగా మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని ఈ కార్యక్రమంలో స్విమ్మింగ్ సభ్యులందరూ కుటుంబ సమేతంగా పాల్గొనడం చాలా సంతోషం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బజాజ్ సాంబి రెడ్డి, శీలం శ్రీనివాస్ రెడ్డి, వెలివెల శ్రీధర్, కొలగాని ప్రసాద్, వేముల నవీన్ కుమార్, జింకల కోటేశ్వరరావు, ఊటుకూరు భాస్కరరావు, ఇన్ స్టైల్ రాము, చలువాది రాజశేఖర్, భూక్య హనుమ,చుక్కా రాంబాబు,ఆవుల సంతోష్ కుమార్, రంగిశెట్టి



శ్రీనివాసరావు, పాములపాటి శ్రీనివాస్ రెడ్డి, ఎల్వి రెడ్డి, మాచర్ల శ్రీనివాసరావు,చల్లా సత్యనారాయణ, వట్టే సైదులు, ఆ దూరి అబ్రహం, కంచిపోగు ఆదాం, గొల్లపల్లి శ్రీనివాసచారి, సముద్రాల ఉపేంద్ర, వరుణ్, మస్తాన్ రెడ్డి, బంటి ,కస్తాల సతీష్, పున్నయ్య, అమరనేని నవీన్, వంగవీటి రాజశేఖర్, రాజు, శాఖమూడి బ్రహ్మయ్య, శర్వాన్, జంగా అరుణ, జింకల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నార

# డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కుటుంబ సభ్యులకు శివాలయంలో ఘన స్వాగతం



## మధిర నుండి పల్లపోతు ప్రసాదరావు,

కెరటం న్యూస్ ప్రతినిధి

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మధిర పట్టణంలోని రెండో కాశీగా పేరుగాంచిన మృత్యుంజయ స్వామి దేవాలయంలో మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ,విద్యుత్ శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క, మల్లు నందిని పాల్గొని మహాశివరాత్రి లో భాగంగా పరమశివుని దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మల్లు భట్టి విక్రమార్క తనయుడు విక్రమాదిత్య కూడా పాల్గొన్నారు. మహాశివరాత్రి పర్వదినం కావడంతో ఆలయంలో తెల్లవారుజాము నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివనామస్మరణతో మారుమోగుతున్నాయి.రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు దేవాలయ ఈవో దేవాలయం కొత్తూరు జగన్ మోహన్ రావు,చాగర్లముడి రాధ దేవాలయ జూనియర్ అసిస్టెంట్,దేవాలయ అర్చకులు రాయప్రోలు వెంకట సత్యనారాయణ శర్మ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. అలాగే కళ్ళు మిరిమిట్లు గొలిపేలా ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలంకరణలు భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. అనంతరం ఖమ్మం జిల్లా బిజెపి నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి బిజెపి నాయకులు ఏలూరు నాగేశ్వరరావు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు దంపతులు మాజీ శాసనసభ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు పలువురు ప్రముఖులు మృత్యుంజయ స్వామివారిని దర్శించుకుంటున్నారు. అనంతరం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దంపతులను ఆలయ ఈవో కొత్తూరు జగన్ మోహన్ రావు ఘనంగా సన్మానించారు. దేవాలయ ప్రాంగణంలో భక్తుల కొరకు బులియన్ మర్చంట్ వారు మజ్జిగ పులిహోర పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్ కోన ధని కుమార్, పాటిబండ్ల సత్యంబాబు, సూరం శెట్టి కిషోర్, మల్లాది వాసు, నిడమా నూరి వంశీ, కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరరావు, చావా వేణు, చల్ల శ్రీనివాసరెడ్డి, అద్దంకి రవికుమార్, కర్నాటి రామారావు, సిద్ధంశెట్టి సందీప్, మల్లాది సవిత, దుంప వెంకటేశ్వర్ రెడ్డి, తలుపుల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు భక్తులు పాల్గొన్నారు.





# కామ్రేడ్ వెంకటి మృతిదేహానికి నివాళులర్పించిన సిపిఎం మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్

(కెరటం న్యూస్, గార్ల ప్రతినిధి)

మండల కేంద్రం లోని అంబేద్కర్ నగర్‌కు చెందిన సిపిఎం సీనియర్ నాయకులు కాగితపు వెంకటి(87) అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. వెంకటి మృతదేహంపై సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, జిల్లా, మండల నాయకులు బి.హరి,కె.ఈశ్వర్ లింగం,జి. వీరభద్రం, కె.మహేశ్వరావు,మౌలానా, వి.కొండయ్య తదితరులు ఎర్ర జెండాను కప్పి ఘనంగా నివాళులు అర్పించి,వెంకటి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని కోరారు...



# ఖమ్మం మిర్చి మార్కెట్ మధ్య దళారీల దోపిడి అరికట్టాలి

కారేపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి

కారేపల్లి మండలం పేరుపల్లి గ్రామపంచాయతీ జమాన్లపల్లి గ్రామంలో ది 7 3 2024న రాత్రి పై కమిటీల పిలుపుమేరకు మిర్చి రైతులతో మిర్చిని తగులబెట్టి నిరసన తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వై ప్రకాష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యమూలంగా గత మూడు నాలుగు సంవత్సరాల నుండి మిర్చి రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని లక్షలాది రూపాయలు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పంటలను సాగు చేస్తే వివిధ రకాల తెగుళ్ల వైరస్లు సోకి కనీసం పెట్టుబడులు కూడా రాని పరిస్థితి దీని మూలంగా ఎంతో మంది రైతులు మనోవేదనకు గురి అయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ప్రధానంగా ఖమ్మం మిర్చి మార్కెట్లో మధ్య దళారీలు సిండికేట్ గా ఏర్పడి రైతులను వివిధ రకాలుగా దోపిడీలు చేస్తున్నారని జెండా పాట ప్రకారం కాకుండా తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ 14వేల నుండి 16 18000 వేలకే కొనుగోలు చేస్తున్నారని ఒకే కూటు మిర్చికి రెండు రకాలుగా రేట్లు నిర్ణయిస్తూ రైతులను మోసం చేస్తున్నారని మార్కెట్కు వచ్చే రైతులకు భోజన వసతి కానీ ఎలాంటి మౌలిక సదుపాయాలు కల్పించడం లేదని దీనిని వెంటనే ప్రభుత్వం గుర్తించి తగు చర్యలు చేపట్టాలని క్వింటా మిర్చికి 30 వేల రూపాయల గిట్టుబాటు ధర ఇవ్వాలని మధ్య దళారీల దోపిడి నీ అరికట్టాలని ఎం ఎస్ పి కనీస మద్దతు ధర చట్టం అమలు చేయాలని పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని లేనియెడల భవిష్యత్తులో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేయవలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు కే శ్రీనివాస్ రెడ్డి అలం చంద్రయ్య గురవయ్య బైరుమల లక్ష్మయ్య బాటయ్య రాంబాబు పెద్ద చంద్రయ్య హనుమంతు పడిగ శ్రీను తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# తుమ్మలపల్లి రామారావు వర్ధంతి సందర్భంగా హాస్టల్ విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

(ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్)

తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం, దివంగత రాష్ట్ర అధ్యక్షులు స్వర్గీయ తుమ్మలపల్లి రామారావు నాలుగో వర్ధంతి సందర్భంగా, వారి కుటుంబ సభ్యులు ఖమ్మం నగరంలోని ఎస్సీ వసతి గృహంలలో విద్యనాభ్యాసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు సుమారు 300 మందికి పరీక్ష ప్యాడ్స్ మరియు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు హాజరైనారు, ఈ సందర్భంగా రుక్మారావు మాట్లాడుతూ,. స్వర్గీయ తుమ్మలపల్లి రామారావు, టీఎన్జీవోస్ యూనియన్ మరియు హెచ్ డబ్ల్యు ఓ యూనియన్ కు 25 సంవత్సరాలు గణనీయమైన సేవలు చేశారని, తన సంరక్షణలో వేలాదిమంది విద్యార్థులను గొప్ప పౌరులుగా తీర్చిదిద్దారని, అలాంటి గొప్ప మనిషిని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని చెప్పారు, వారి కుటుంబ సభ్యులు మంచి మనసుతో విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంచటం, ఒక గొప్ప ఆలోచనతో విద్యార్థులకు ఉత్ప్రేరకంగా పరీక్ష ప్యాడ్స్ మీద రెండు మంచి సూక్తులు మరియు పర్యావరణానికి సంబంధించిన స్లోగన్ ను రాయించటం,... విద్యార్థులకు స్ఫూర్తివంతంగా మరియు పరిసరాల పట్ల బాధ్యతను పెంచే విధంగా ప్యాడును రూపొందించడం చాలా బాగుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి రామారావు సతీమణి విజయలక్ష్మి, పెద్ద కూతురు భవ్య, అల్లుడు కస్తాల రఘు, చిన్న కూతురు చరిత, కస్తాల వసంత, శైలజ, జగదాంబ, అలేఖ్య ,కార్తీక్,అఖిల్, ఆకాశ్, సాయి తిరుపతి రావు, మాన్సింగ్, నరేష్, మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి ఆలయాలకు పోటెత్తిన భక్తులు

కెరటం న్యూస్ ప్రతినిధి అలవాల నరేందర్ ఖమ్మం :

ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి శ్రీ శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్నేరు వద్ద నీటి ప్రవాహం లేకపోవడం వల్ల ఆలయ కమిటీ సభ్యులు వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేసి చిరుజల్లుల వర్షం కురిపించారు . భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా మరియు ఎటువంటి ఇబ్బంది చేకూర్చకుండా అన్ని ఏర్పాట్లు కమిటీ సభ్యులు ఘనంగా ఏర్పాటు చేశారు. శ్రీ శంభు లింగేశ్వర స్వామి ఆలయం గౌరవ అధ్యక్షులు మరియు ఆలయ కమిటీ చైర్మన్ వత్సవాయి మంగారావు మాట్లాడుతూ ఏ ఆటంకం కలగకుండా తాగునీటి సదుపాయం మరియు చాలా సంతోషకరమని కొని ఆడారు. వచ్చిన భక్తులకు వాహనాలు పార్కింగ్ చేసే స్థలం నీ కేటాయించారు. శంభు లింగేశ్వర స్వామి ఆలయ గౌరవ అధ్యక్షులు గుండా సత్యనారాయణ, మరియు గుడి కమిటీ చైర్మన్ వత్సవాయి మంగరావు, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ మంగు ప్రకాష్, సెక్రెటరీ లింగం కోటేశ్వరావు, కమిటీ సభ్యులు కొల్లి నారాయణ, నంబూరి నాగేశ్వరావు, బండ్ల రామయ్య, కోసూరి ఉపేందర్, వేగం లక్ష్మీనారాయణ, వంగూరి మల్లికార్జున్, లింగం ప్రభాకర్ మొదలుగల కమిటీ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఎం.పీ వద్దిరాజుకు ఐజేయు అభినందనలు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యునిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన వద్దిరాజు రవి చంద్ర ను శుక్రవారం నాడు టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆయన నివాస గృహంలో కలిసి అభినందించి శాలువతో సత్కరించడం జరిగింది. రాజకీయాల్లో మరింతగా రాణించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే ఐజే యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రాంనారాయణ, జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, కోశాధికారి జనతా శివ, నగర అధ్యక్ష కార్యదర్శులు మైసపాపారావు చెరుకుపల్లి శ్రీనివాస్, ఎలక్ట్రాన్ మీడియా జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ ,ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం ,జిల్లా నాయకులు వై మాధవరావు ,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.




# గార్ల మండలంలోన మహిళ దినోత్సవ వేడుకలు

**కెరటం న్యూస్, గార్ల ప్రతినిధి**

ఎన్నో పోరాటాలు, ఎందరో మహానుభావుల త్యాగాలతో శ్రామిక మహిళలు సాధించుకున్న అనేక హక్కుల పై ప్రపంచ వ్యాప్తంగా నేడు జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా మహిళ దినోత్సవ స్ఫూర్తితో పోరాటాలు నిర్వహిస్తామని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత అన్నారు. అంతర్జాతీయ మహిళల దినోత్సవాన్ని ఐద్వా అధ్వర్యంలో స్ధానిక మంగపతిరావు భవనం లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లెల నాగమణి అధ్యక్షతన జరిగిన సదస్సులో కవితా మాట్లాడుతూ దేశంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చాక మహిళల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడినట్లు ఉందని, పదేండ్ల నరేంద్ర మోడీ పాలనలో మహిళలపై దాడులు, అత్యాచారాలు రోజుకు రోజు పెరుగుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. మహిళల పై జరుగుతున్న దాడులను అరికట్టడంలో పాలకులు ఘోరంగా విఫలం అవుతున్నారని, మహిళల హక్కులకై ఎన్ని చట్టాలను తీసుకువచ్చిన పటిష్ఠంగా అమలు కావడం లేదని అందోళన వ్యక్తం చేశారు. పాలకుల విధానాలను ఎండగడుతూ, మహిళల హక్కుల పరిరక్షణకు రాజీలేని పోరాటాలు చేయడమే మనముందున్న తక్షణ కర్తవ్యం అని ఆ దిశగా మహిళలలో చైతన్యం, విజ్ఞానం పెంపొందించే విధంగా కృషి చేయాలని అన్నారు. అనంతరం స్వీట్లు పంచుకొని శుభాకాంక్షలు తెలుపు కున్నారు. ఈ కార్యక్రమం లో ఐద్వా మండల కార్యదర్శి అలవాల సత్యవతి, నాయకురాలు బి.లక్ష్మి,కె.సుజాత,బి.ఝాన్సీ,టి.పద్మ,,బి కమల, ఎస్. విజయ,టి. నాగమణి తదితరులు ఉన్నారు.

## ఎన్ని అవమానాలు అవరోధాలు ఎదురైనా

# స్త్రీ పట్టుదలతో ముందుకు సాగాలి

**కెరటం న్యూస్ మార్చి 8 దుమ్ముగూడెం**

సృష్టికి స్త్రీ నే అని ఆడదే లేకుంటే ఈ విశ్వమే శూన్యమని పలువురు వక్తలు ఉద్ఘాటించారు శుక్రవారం మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పర్ణశాల గ్రామపంచాయతీ పీసా కార్యదర్శి వాగే రాజేశ్వరి చిన్న నల్లబల్లి గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ మీడియం జయ ల ఆధ్వర్యంలో ములకపాడులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రజా ప్రతినిధులు మండల స్థాయి మహిళ అధికారులు పాల్గొని ప్రసంగిస్తూ ఈ సమాజంలో అడుగడుగునా మహిళలకు ఏదో ఒక రూపంలో అవమానాలు ఆటంకాలు ఎదురవుతూనే ఉంటాయని అంతమాత్రాన మన లక్ష్యాన్ని అక్కడతోనే ఆపకుండా పట్టుదలతో ధైర్యంగా ముందుకు సాగి సాధించాలని పిలుపునిచ్చారు అవనిలో సగం ఆకాశంలో సగమైన మగువకు రాజకీయం , విద్యా , ఉద్యోగాలలో లోగలలో దక్కవలసిన తమ వాటాను సాధించేదాకా నారీ లోకం ఐక్యంగా



పోరాడాలని అన్నారు పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని మరోపక్క శాస్త్ర సాంకేతిక రంగం ఎంతో అభివృద్ధి చెందుతుందని అయినప్పటికీ మహిళలను సమాజంలో ఎదగకుండా అనేక కట్టుబాట్ల పేరుతో అణిచివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మహిళల కోసం అనేక చట్టాలు వస్తున్నప్పటికీ ప్రస్తుత సమాజంలో మహిళలపై హత్యలు అత్యాచారాలు భ్రూణ హత్యలు వరకట్నపు వేధింపులు లా అనేక రూపాలలో జరుగుతూనే ఉన్నాయని వాపోయారు అనంతరం భర్త లేకున్నా నలుగురు పిల్లలతో కేవలం సైకిల్ సైకిల్ తొక్కుతూ గిన్నెలు బట్టలు అమ్ముతూ పిల్లల్ని పోషిస్తూ ఆదర్శంగా నిలిచిన సవిడి బోయిన వెంకాయమ్మని శాలువాతో సత్కరించారు మహిళ అయి ఉండి ఫోటోగ్రఫీ రంగంలో పురుషులకు దీటుగా రాణిస్తున్న ఉదోట కృష్ణవేణి నీ ఈ సందర్భంగా కొనియాడారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా దుమ్ముగూడెం ఎంపీపీ రేసు లక్ష్మి జడ్పిటిసి తెల్లం సీతమ్మ ఐసిడిఎస్ సిడిపిఓ నవ్యశ్రీ లు పాల్గొనగా వారితోపాటు ఐసిడిఎస్ సూపర్వైజర్ కల్లూరి ధనలక్ష్మి మాజీ సర్పంచులు జుంజూరి లక్ష్మి. ఆర్లగూడెం సర్పంచ్ సునీత వివోఏలు కురసం కుమారి పోడియం లక్ష్మి ఆశా వర్కర్లు వాగే అమ్మాజీ వాగే జానకి పిసా మొబైల్ రామలక్ష్మి పొడియ%శీ% వెంకటరమణ పంచాయితీ కార్యదర్శి శోభారాణి మాజీ సర్పంచ్ కారం జయ తదితరులు పాల్గొన్నారు

## శివ నామస్మరణతో

# మార్మోగిన శివాలయాలు

## మహాశివరాత్రి సందర్భంగా ఆలయాల్లో పోటెత్తిన భక్తులు



**(కెరటం న్యూస్ మార్చి 8 దుమ్ముగూడెం)**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలో పలు శివాలయాలలో భక్తుల శివ నామస్మరణతో మార్మోగాయి శుక్రవారం ఉదయం నుండి పలు ఆలయాలలో భక్తులు పోటెత్తారు నర్సాపురం ద్వాదశ జ్యోతిర్లింగ చిన్న అరుణాచలం క్షేత్రంలో మహాశివరాత్రి పురస్కరించుకొని అర్చకులు విస్తృత ఏర్పాట్లు చేశారు మహాశివరాత్రి సందర్భంగా వ సాయంత్రం నాలుగున్నర గంటలనుండి విశేష అభిషేకాలు నిర్వహించగా రాత్రి ఆరు గంటల నుండి స్వామివారికి అలంకరణ విశేషమైన హారతులు పట్టారు రాత్రి 8 గంటల నుండి ఒంటి గంట వరకు స్వామివారికి రుద్రాభిషేకం జరిపి అనంతరం స్వామివారి కళ్యాణం నిర్వహించారు ఈ సందర్భంగా అన్న ప్రసాదం భక్తులకు అందించారు పర్ణశాల శివాలయంలో కూడా మహాశివరాత్రి పురస్కరించుకుని తగిన ఏర్పాట్లు చేశారు సీతారామచంద్ర స్వామి వారి ఆలయం దర్శించుకున్న భక్తులు శివాలయానికి కూడా అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు కొత్తగూడెం గ్రామానికి చెందిన ముక్కెర రామయ్య సమ్మక్క దంపతులు పర్ణశాలలో స్వామి వార్ల కళ్యాణం జరిపిస్తూ ఉండగా ఈ సందర్భంగా ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# ఎంపీ వద్దిరాజు మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు

**(ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి)**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర-విజయలక్మీ దంపతులు మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. వారు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరంలో కొలువైన శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర సమేత విజయశంకర బాల కనకదుర్గాదేవి శివపంచాయతన క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పుణ్య దంపతులు ఎంపీ రవిచంద్ర -విజయలక్మీ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేశారు. వీరికి మహా కలశం, పూర్ణకుంభంతో ఆలయ సిబంది, పూజారులు, భక్తులు స్వాగతం పలికారు. ఆలయ కోనేరులో అమ్మవారికి త్రిశూల స్నానం, శివ కళ్యాణం జరిపించారు, స్వామి వారికి పూలమాల, పట్టువస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు, భక్తులకు అన్నదానం చేశారు. ఎంపీ రవిచంద్ర-విజయలక్మీ దంపతులు మాతృశ్రీ యోగినీమాత ఆశీస్సులు తీసుకున్నారు, వేద పండితుల ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందుకున్నారు.



# కామ్రేడ్ వెంకటి భౌతికకాయానికి నివాళులు

**కెరటం న్యూస్, గార్ల ప్రతినిధి**

గార్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ నివాసి అయిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ కాగితపు వెంకటి గారు అకాల మరణం చెందడంతో గార్ల మండల పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ పార్థివ దేహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో ఇల్లందు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య నాగేశ్వరావు జిల్లా నాయకులు బీరవెల్లి సంజీవరెడ్డి జిల్లా కాంగ్రెస్ మండల నాయకులు గులగట్టు లెనిన్ జాటోత్ రమేష్ నాగరాజు పురుషోత్తం బిక్షపతి తదితరులు ఉన్నారు.



# గార్లలోని శ్రీ కంఠమహేశ్వర స్వామికి కన్నుల పండుగగా గౌడ కులస్తుల బోనాలు

**(కెరటం న్యూస్, గార్ల ప్రతినిధి)**

మహా శివరాత్రి పండుగను పురస్కరించుకుని గౌడ కులస్తులు తమ ఆరాధ్య దైవంగా పూజలు అందుకునే సూరమాంబ సమేత కంఠమహేశ్వర స్వామికి గార్ల గౌడ కులస్తుల ఆధ్వర్యంలో బోనాల మహోత్సవం కన్నుల పండుగగా జరుపుకున్నారు బోనాల పండుగను పురస్కరించుకుని ప్రతి ఇంటి నుంచి ఆడపడుచులు బోనాలు తయారు చేసి నెత్తిన పెట్టుకొని డప్పు వాయిద్యాల నడుమ గార్ల పట్టణ పురవీధుల గుండా ఊరేగిస్తూ శ్రీ కంఠ మహేశ్వర స్వామి ఆలయానికి చేరుకొని వనమైసమ్మ ఏడు తాళ్ల ఎల్లమ్మ ముత్యాలమ్మ దేవత మూర్తులకు పూజలు అభిషేకాలు నిర్వహించారు, అనంతరం తమతో పాటు తీసుకువచ్చిన నైవేద్యం ప్రసాదాలను స్వామివారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కందునురి శ్రీనివాస్, తోడేటి శ్రీనివాస్, తాళ్లపల్లి కృష్ణ, కందునూరి ఈశ్వర లింగం, తోడేటి విజయ రాముడు, కత్తి సత్యం మండా రవి, పూర్ణ, రాము, మహేష్, కత్తి సురేష్, నాగరాజు, కత్తి వెంకన్న మహిళలు చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# నిరుపేద ముస్లింలకు రంజాన్ కిట్స్ పంపిణీ పుణ్యకార్యం : డాక్టర్ రాజశేఖర్ గౌడ్



**(ఖమ్మం, మార్చ్ 8, కెరటం న్యూస్)**

పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షల అనంతరం పండుగ పర్వదినోత్సవాన్ని నిర్వహించు కోవడానికి పేదలకు రంజాన్ కిట్స్ పంపిణీ కార్యక్రమం ఎంతో పుణ్యకార్యమని, ఇటువంటి మంచి కార్యక్రమంలో తన చేతుల మీదుగా వీటిని అందజేసే అవకాశాన్ని కల్పించడం ఎంతో సంతోషకరంగా ఉందని, తనజన్మధ న్యమైనట్లు భావిస్తున్నానని ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజశేఖర్ గౌడ్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్ ఎస్పి కాలనీలో గల మక్కా మసీద్ లో మర్కజుల్ దావత్ ఇర్షాద్ ప్లే శ్ గ్రోవ్ డాట్ లండన్ , అవామె వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ఫౌండేషన్ సౌజన్యంతో సుమారు నాలుగువేల రూపాయల ఖరీదు చేసి రంజాన్ కిట్స్ ను పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తనజీవితంలో తొలిసారిగా ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం తనకెంతో ఆనందాన్ని కలిగించిందన్నారు.. కార్యక్రమ నిర్వాహకులు హాఫిజ్ జవ్వాద్ అహ్మద్ తనను ఈకార్యక్రమానికి ఆహ్వానించటం తన అదృష్టంగా భావిస్తున్నా నన్నారు. వచ్చే రంజాన్ సమయానికి తాను స్వయంగా తనఖర్చులతో రంజాన్ కిట్స్ ను పంపిణీ చేస్తానని పేర్కొ న్నారు. ఓవైపు మహిళా దినోత్సవం ఇంకో వైపు మహాశివరాత్రితో పాటు శుక్రవారం రోజున ఈ కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా ఉందన్నారు. అవామే హింద్ వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ఫౌండేషన్ బాధ్యులు హఫీజ్ జవ్వాద్ అహమ్మద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇదేవిధంగా పేదలకు, వారు కూడా రంజాన్ ఆచరించేటట్టు అందజేస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ అధ్యక్షుడు అలీ ఖాన్ , మక్కా మజ్జిద్ ఇమామే ఖతిబ్ హాఫిజ్ సలీం , డాక్టర్.వంశీ , సీనియర్ పాత్రికేయులు మహమ్మద్ షఫి, టి.యు.డబ్ల్యూ.జే. టీజేఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా ఖమ్మం జిల్లా అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ జానీపాషా, కృష్ణవాసు, కే.నరసింహారావు, ఎమ్. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.










# బులయన్ మర్చెంట్స్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

బులియన్ మర్చంట్స్ ఆధ్వర్యంలో మహా శివరాత్రి సందర్భంగా మధిర శివాలయం ప్రాంగణంలో మజ్జిగ పంపిణి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ ప్రారంభించారు. సూరం శెట్టి కిషోర్ మాట్లాడుతూ మహా శివరాత్రి సందర్భంగా బులియన్ మర్చంట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని ఎండకు వచ్చే భక్తులకి మజ్జిగ కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొనా ధని కుమార్, పాటిబండ్ల సత్యంబాబు, అద్దంకి రవికుమార్, దుంప వెంకటేశ్వర రెడ్డి, నిడమానూరు వంశీ, కర్నాటి రామారావు, తలుపుల వెంకటేశ్వర్లు, మునుగోటి వెంకటేశ్వర్లు, చల్ల శ్రీనివాస్ రెడ్డి మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాద్ రావు, నంబూరు మురళి, సిద్దంశెట్టి సందీప్ తదితరులు పాల్గొన్నారు

# ఈశ్వరా...పరమేశ్వరా...!

- తీర్థాల సంగమేశ్వరుడు, కూసుమంచి గణపేశ్వరాలయాలను సందర్శించిన దయాకర్ రెడ్డి దంపతులు
- నియోజకవర్గ ప్రజలందరినీ చల్లగా చూడాలని ప్రత్యేక పూజలు

**(ఖమ్మంరూరల్, కెరటం న్యూస్)**

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పాలేరు నియోజకవర్గంలోని పలు శైవక్షేత్రాలను తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. ఖమ్మం రూరల్ మండలం తీర్థాలలోని సంగమేశ్వరుని ఆలయం, కూసుమంచిలోని గణపేశ్వరాలయం, జక్కేపల్లిలోని బాల కోటేశ్వరస్వామి ఆలయాలను సందర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. కూసుమంచిలో శివలింగానికి పాలాభిషేకం చేసి, భక్తుల కోసం ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత నియోజకవర్గంలోని పలు శివాలయాలను సందర్శించి.. నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆ పరమేశ్వరుడిని మొక్కుకున్నారు. మంత్రి పొంగు లేటి ప్రత్యేక శ్రద్ధతో అన్ని ఆలయాల వద్ద విస్తృత ఏర్పాట్లు చేయించారని దయాకర్ రెడ్డి తెలిపారు. భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేలా నీటి కొరత లేకుండా చర్యలు చేపట్టారని అన్నారు. జాతరల్లో లోటుపాట్లు తలెత్తకుండా సంబంధిత అధికా రులతో సమీక్షిస్తున్నారని వివరించారు. భక్తులంతా సంతోషంగా స్వామివారిని దర్శిం చుకుని, సురక్షి తంగా ఇళ్లకు చేరుకోవాలని సూచించారు. దయాకర్ రెడ్డి వెంట కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు, పొంగులేటి అభిమానులు తదితరులు ఉన్నారు.

